# తారాపథం

ఎస్ ఆర్ నంది

ఏదో అడుక్కు(తి)నే సీను సీన్ నంబర్ థర్టీఫైవ్, లొకేషన్, అవుట్ డోర్, అడుక్కునే వీధి టైమ్ పగలు ఆ సీన్లో ప్రఖ్యాత తార అడుక్కోవాలి అడుక్కోడానికి మంచి సాంగ్ వుంది దానికి మరీ మంచి ట్యూన్ కట్టాడు మ్యూజిక్ దర్శకుడు ఎనభై మంది ఆర్కెస్ట్రావాళ్ళు ఎనిమిది గంటలు తంటాలు పడి అడుక్కు(తి)నే పాట షేప్ చేసేశారు ఇక తార అడుక్కు(తి)నే లొకేషన్‌లో అడుక్కు తినాలి

తార అవుట్‌డోర్‌లో అడుక్కు తిన్నంది అందరూ చూస్తారంది రిలీజయ్యాక ప్రేక్షకులు చూడరాతల్లీ? అని నిర్మాత అడగలేకపోయాడు దర్శకుడూ అడగలేదు-చిత్రం రిలీజ్ అయాక నిర్మాత ఎలానూ అడుక్కు తింటాడు గాబట్టి!

లైట్సాన్ అని అరిచాడు అసిస్టెంట్ ఫేన్స్ ఆఫ్ అని కూడా వెంటనే గాండ్రించాడు తార, ఆ సాంగ్‌కి లిప్ మూవ్‌మెంట్ యిస్తూ అడుక్కోవాలి తార, పాత్రలో చాలా ఘోరంగా (సినీ) పేదరికాన్ని అనుభవిస్తోంది మెడలో బంగారపు గొలుసుంది ముఖంమీద రంగుంది

తలమీద హేర్‌స్టయిల్ వుంది పెదవులకి లిప్‌స్టిక్ వుంది వంటిమీద కంచి పట్టుచీర వుంది కాళ్ళకి ముఖమల్ చెప్పులున్నాయి చెవులకున్న సొంత రింగుల్ని రిమూవ్ చెయ్యలేదు

ఇంత డబ్బుండగా ఎలా అడుక్కు తింటుంది డైరెక్ట్రూ? అని నిర్మాత అడగలేకపోయాడు అందరూ కల్పి తన్చేత ఖర్చు పెట్టిస్తున్న తీరుచూసి, ఆ అడుక్కు తినడం తనకి తప్పదని, నిర్మాత ఘట్టిగా అనుకోలేదు ఈ అడుక్కు(తి)నే సీనే పిక్చర్‌కి హైలైట్ అన్నారు కాకా పినీ రాయుళ్ళు, బృందగానం పాడేరు ఛోటా కాకారాయుళ్ళు! ఈ అడుక్కు(తి)నే సీను, జనాన్ని జీడిలా పట్టేస్తే-జనంనించి జలగలా రక్తాన్ని పీల్చినట్టు-లక్షల్లక్షల డబ్బు పిండెయ్యొచ్చనుకున్నాడు (కొత్తగా చిత్ర నిర్మాణంలో పడిపోయిన) నిర్మాత

అన్నిటికీ సై అన్నాడు గొలుసులు రోల్డ్‌గోల్డ్‌వి పెట్టినా ఫర్వాలేదుగాని, ఈ అడుక్కు(తి)నే సీన్లో మాత్రం హీరోయిన్ విధిగా అందమైన కంచి పట్టుచీర కట్టుకోవాలని, నటిగారు పట్టు పట్టేశారు

ఆమెగారు మామూలు అడుక్కుతినే వాళ్ళలాగ, అడుక్కుతినే చీర కట్టుకుంటే ప్రేక్షకులు బాధపడతారంది అభిమానులు ఆత్మహత్యలు చేసుకుంటా రనుకుంది

'ప్రేక్షకులంతా ఉప్పెనలో కొట్టుకుపోయి నట్టు చచ్చిపోతే ఎవరికి ఈ సినిమా చూపి స్తారు నిర్మాతగారూ?' అని కూడా అనేసింది

'అమ్మమ్మమ్మ! తన సినిమా రిలీజ్ అయేవరకూ జనం బతికుండాలి' అని వేయి దేవుళ్ళని మొక్కుకున్నాడు నిర్మాత సెట్‌లో వున్న దేవుడికి, సినిమా గ్లామర్ వుంటుందో వుండదో అని భయపడి అసలు సిసలైన సినీ దేవుడైన తిరపతి వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నాడు తన గ్రామంలోవున్న కన్నమ్మతల్లికి రెండు ఏటపోతుల్ని బలిస్తానని కూడా మొక్కుకున్నాడు చిత్రం రిలీజైన ఏడాది తర్వాత జనం చచ్చినా ఫర్వాలేదని, అతని అత్తారింట యిలవేల్పు 'మాలచ్మి' తల్లినీ మొక్కుకున్నాడు!

ఆ అందరు దేవతలు కూడబలుక్కుని ఈ కొత్తనిర్మాతకి ఓ ఖరీదైన వరం యిచ్చారు అందువల్ల, నటి అడుక్కు(తి)నే సీనుకి కావలసిన కంచి పట్టుచీర పదిహేను వందలికి అతిసునాయాసంగా దొరికిపోయింది నిర్మాత పది షాపులు తిరక్కుండానే

ఆ అడుక్కు(తి)నే చీరను తీసుకొచ్చి మేకప్‌మాన్ మొహంమ్మీద కొట్టాడు మేకప్‌మాన్ చీరని తార వంటికి కట్టిం పించాడు డైరెక్టర్ స్టార్ట్ చెప్పాడు కెమేరా లాగేస్తోంది—చీరనికాదు! అడు క్కు(తి)నే సీన్‌ని!

చీరను చూసి తార ముచ్చటపడి పోయింది ఇలాంటి చీరగురించే మొన్నొ చ్చిన జర్నలిస్ట్ ఇంటర్వ్యూ చేశాడు 'చీరల తార' శీర్షిక కింద, చీరనీ తారనీ తెగపొగిడి రాసేసుకున్నాడు ఆ రాత కోతల్ని పత్రికలో ప్రింట్ చేసేసు కున్నాడు ప్రేక్షకపాఠకులు ఆ పత్రిక తెగ చదివేశారు

ఆ వ్యాసం చదివిన ఒక సరోజ అచ్చు అలాంటి చీరే కావాలని మొగుణ్ణి పట్టు కుని ఆడిగేసింది

"దాని ఖరీదు పదిహేనువందలు వరకైనా వుంటుందే"అని ఆ సదరు సరోజ మొగుడు ఏడ్చాడు!


"ఆ చీర కొనకపోతే ఉరెట్టుకు ఛస్తా' నని సదరు మొగుడిగారి (ప్రేక్షకపాఠక) భార్య సరోజ మరింత ఏడ్చేసింది

ఆమె ఏడుస్తూవుంటే, ఆమె వెన కాల, పాట ఎవరూ పాళ్ళేదు ఏ మ్యూజిక్కుదర్శకుడూ అప్పాటకు ట్యూన్ కట్లేదు ఏ లిరిక్ రైటరూ 'కోక్కొత్తు కెళ్ళింది ముండ గాలి ' అని పాట రాయలేదు, ఏ ఆర్కెస్ట్రా, వెనక, కుయ్‌ కుయ్ మన్లేదు అందువల్ల సరోజే ఒంట రిగా కూచుని రెండ్రోజులు తిండి మానేసి ఏడ్చేసింది ముందు మెల్లగా ఏడ్చింది తర్వాత గట్టిగా ఏడ్చింది తర్వాత సైక్లోన్‌లా ఎడ్చింది అది ఉప్పెనలా మారిపోతుందేమోనని భయపడి మొగుడు గారు, భార్యగారి నోటికి బిరడా పెట్టేసి, ఆమెను లాక్కుని బజారుకి పోయాడు

ఇక్కడ (సినిమా) స్టుడియో సెట్లో నటి అడుక్కు(తి)నే ఎరువు పాట పాడే స్తోంది! చాలా సెక్సీగా పాడేస్తోంది అడుక్కోవడంలో కూడా సెక్స్ వుందని ఫ్రాయిడ్ అన్లేదు అతనికి సినిమాసెక్స్ గురించి తెలీదేమో మరి! సినీ జనరల్ నాలెడ్జి లేని ఫ్రాయిడ్ ప్రపంచ ప్రఖ్యాతు

డెలా అయాడో(మరి) అని అనుకోలేదు నిర్మాత జనరల్ నాలెడ్జ్‌లేక ఫ్రాయిడ్ అంటే 'ఏవిటి' అని దర్శకుడు ఎవర్నీ అడగలేదు దర్శకుడిగా అయిపోవాలని ఉవ్విళ్ళూరుతున్న ఎప్రెంటిస్ డైరెక్టర్ ఎవర్నో తర్వాత అడిగాడు 'ఫ్రాయిడ్ అంటే ఏవిటని 'ఆయన గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్త' అని మరొకరెవరో చెప్పి వుండి వుండాలి ఆనక ఆ ఫ్రాయిడ్ పుస్తకాలు క్షుణ్ణంగా చదివేశాడు ఎప్రెంటిస్ డైరక్టర్ ఫలితం మర్నాడే ఫిలిమ్ రంగాన్ని వొదిలేశాడు

సినీనటి అసలేం సెక్సీగా వుండదు ఆమెలోకి. మేకప్ మాన్‌నించి కెమేరా మాన్‌వరకూ సెక్స్‌ని 'ఇంజెక్ట్' చేసి తెరమీదికి. సెక్స్ బాంబ్‌గా వొదిలేస్తూ వుంటారు; పత్రికలు ఆ సెక్స్‌ని అఫ్‌సెట్ మీద ముద్రించేస్తూ వుంటాయి ప్రేక్షకపాఠకుల గుండెల్లో. ఆ సదరునటి సెక్స్-చంద్రుడి మీద మనిషి పెట్టిన మొదటి పాదంలా హత్తుకుపోతుంది



అడుక్కు(తి)నే సీన్‌లో యింత సెక్సీగా ఎందుకుండాలి? అని డైలాగ్ రచయిత అడగలేదు డైలాగ్ రాయడం వరకే ఆ మాటల రచయిత

డ్యూటీ దాన్ని తెరమీద కెక్కించే బాధ్యత దర్శకుడిది అందువల్ల స్క్రిప్టులో లేని సెక్స్ మేకప్‌ని సెక్సీగా చూపించు కుంటాడు దర్శకుడు

'అడుక్కు(తి)నే తారకు యింత సెక్సీ మేకప్ ఎందుకు?' అని మాటల 'కవి'గారు అడిగివుంటే-

'అమ్మమ్మ! అంత సెక్సీగా వుండక పోతే సినీవిలన్ ఆమెను రేప్ చెయ్యడు' అంటాడు దర్శకుడు

'రేప్ చెయ్యకపోతే నష్టమేవి(టట?' అని మాటల రచయిత అడిగితే—

'హీరోయిన్‌కి నెల తప్పదు' అనొచ్చు డైరక్టర్

'హీరోయిన్‌కి కడుపు రావడం ఎందుకు?' అని రచయిత అడిగితే 'హీరోయిన్‌కి పిల్లడు పుట్టడు అంటాడు దర్శకుడు

'వాడు పుట్టకపోతే దేశంలో కరు వొస్తుందా? సైక్లోన్ వస్తుందా?' అని రైటర్ అడగలేడు

అడిగితే మటుకు దర్శకుడు ఖచ్చితంగా ఆ రైటర్‌గాణ్ణి తన నెక్స్ట్ పిక్చర్లోకి రానివ్వడు-తన(అతుకులబొంత) కథని విమర్శించేస్తున్నాడని

అందుకే ఈ రేపులు సినిమాల్లోనే జరుగుతాయి ఎందుకు జరుగుతాయంటే- అడక్కు(తి)నే సీన్లోనే హీరోయిన్ యింత సెక్సీగా వుంటే, 'బాగున్నప్పుడు' మరెంత సెక్సీగా వుంటుందో అని సినీ విలన్ భావిస్తాడు

అడుక్కు(తి)నే సీను మూడ్రోజుల్లో పూర్తయిపోయింది

అడుక్కు(తి)నే సీనుకోసం 'వచ్చిన కంచి పట్టుచీర కాల్‌షీట్, అరగంటలో అయిపోయింది ఇంకా ఆ అడుక్కు(తి)నే సీన్లో హీరోయిన్ అయిదు చీరలు మార్చింది ఎందుకు మార్చింది? టైమ్ లాప్స్ అంటే, ఆ అడుక్కు(తి)నే తార అలా రోజులు తరబడి అడుక్కు(తి)నే స్టుడియో సెట్లో అడుక్కుతింటూనేవుందని, మాంటేజెస్‌లో చూపించడానికి(ట!)


చీర 'పని అయిపోయాక, మొదటి చీర తిరిగి మొదటి బట్టల దుకాణానికే వెళ్ళిపోయింది - మొగుడు వొదిలేసిన ఆడది పుట్టింటికి పోయినట్టు' అయితే బట్టల దుకాణం యజమాని, రెండొందలు తగ్గించి పదమూడు వందలు తిరిగి యిచ్చేశాడు నిర్మాతగారికి

దుకాణదారుడు తిరిగి, ఆ సినీతార వొదిలేసిన చీరని యిస్త్రీ చేయించేసి, మళ్ళీ అమ్మకానికి ట్యూబ్‌లైట్ల వెలుతుర్లో, ఏర్‌కండిషన్డ్ గదిలో, అద్దాల బీరువాలో పెట్టించేశాడు

ఆ చీర అలా, చాలా చిత్రాల్లో నటించింది కాదు, జీవించింది! కాదు, అవధుల మేరకు బాగానే నటించింది! కొండొకచో 'ఫరవాలేదు' అన్నట్టు నటించేసింది ఇంకా ఇంకా బాగా నటించివున్నా దాని స్టార్‌వాల్యూ పెరగదు అదీ దాని హిస్టరీ! ఆ చీర ఖరీదు పదిహేనువందలు అయినా రెండున్నర వేలు గడించింది అయినా ఆ చీరకి డివాల్యుయేషన్ రాలేదు ఆ పదిహేను వందల రేటే!

చీర కొనుక్కోడానికి బయల్దేరిన

**జ్యోతి కథకార్టూన్** **తారాపథం**




సరోజ జంట-అంటే మిసెస్ అండ్ మిస్టర్ సరోజాదేవిగారలు, తిన్నగా ఈ సినీతారలు వాడే సిల్కు-షాపుకి వచ్చారు

సరోజ మొగుడిపేరు రోజారావు, మొదట్లో అతనిపేరు అప్పారావు అతనికీ సరోజకూ పెళ్ళయాక ఆమె సరోజప్పారావు అయిపోవలసింది కాని అప్పారావు పేరు అందంగాలేక, మొగుడుగారు, సరోజపేరునే తనకి తగిలించేసుకుని, రోజారావు అయిపోయాడు।

అతను 'స్థానిక' గవర్నమెంటులో, స్థానిక క్లార్కు నెలకి నాలుగొందల ముప్ఫైతొమ్మిది రూపాయల జీతం వస్తుంది సరోజాదేవిగారు అంతలాంటి క్లార్కు-గారిని, అంతలావాంటి ఖరీదు చీరని కొనమని ఎందుకు 'రేప్' చేసేసిందీ అన్న అనుమానం రావొచ్చు అతను క్లార్కు-గా నెలకి నాలుగొందల ముప్ఫైతొమ్మిది రూపాయల జీతాన్నే తీసుకోవచ్చు 'స్థానిక' గవర్నమెంట్ నించి కాని స్థానికుల దగ్గర్నుంచి నెలకి పదిహేనువందల్నుంచి పాతికవందల వరకూ తీసుకుంటాడు ఈ డబ్బుతో ఆయన రెండులక్షల విలువచేసే 'చిన్న' ఇల్లు కట్టించుకున్నాడు భార్యగారు, సరోజాదేవిగారికి బాగా నగలూ చేయించాడు అదీ। అందుకు, ఆ నగల మేచింగ్‌కోసం ఆమె పెద్దఖరీదుగల'ఖంచిఫర్ ఛీర'కోసం అతన్ని చీల్చేయడం మొదలెట్టింది అదీగాక, మొన్న ఓ సినిమా పత్రికలో, ఆమె అభిమానతార ధరించిన చీరని, రంగుల్లో ఆమెతోబాటు ముద్రించేయడంతో, అలాంటి 'ఖంచిఫర్ ఛీరే' కావాలనుకుంది అదీ ఈ ప్రేక్షక పాఠకురాలి చీరకోసం అరిగిన చీర హిస్టరీ ఈ చీరకోసం ఆమె, రెండు మూడుసార్లు హిస్టీరియావచ్చి, అవధులమేరకు కిందపడిపోయింది పడి

పోయి చీర పూనకంలో, జీవించింది! ఫర్వాలేదన్నట్టు గింజుకుంది! భర్త రోజా రావుగారు, ఆమె ముఖంమ్మీద నీళ్ళు గుమ్మరించలేక, లాభంలేక 'కొంటానే బాబూ! కొంటాను' అనగానే, ఆమె అరగంటలో అద్దంముందు కూచుని హడావిడిగా తయారయిపోయింది

ఇక్కడ సీన్‌ని కట్‌చేస్తే—'సిల్కు షాపు లో సరోజదంపతులు చీరలు సెలక్టు చేసుకుంటున్నారు

పందలకొద్దీ చీరలు ద్రౌపదీ వస్త్రాపహరణం సీన్లా గుట్టలుగా విప్పి పారేస్తున్నాడు సేల్స్‌మన్ దుశ్శాసనుడు

అన్నిటినీ చూట్టం-పెదవి విరచడం! సరోజ పస్తై పోయింది

ఇక పెదవి విరచలేక నొసలు విరిచింది కనుబొమలు విరిచింది

"అసలు మీకు ఏలాంటి చీర కావాలండీ!" అనడిగాడు చీరల దుశ్శాసనుడు

"మొన్న లా సిన్మాలో, లా సిన్మానటి కట్టుకున్న చీరలాంటిది" అంది ఆయాసంతో రొప్పుతూ

సేల్స్‌మన్ దుశ్శాసనుడు 'లా సిన్మాలో, లా సిన్మానటి, లా చీర కట్టుకోలేదండి! లా సిన్మాపత్రిక ఫొటోగ్రాఫర్, లా చీరతో ఆమెకు ఫొటో తీస్నాడు' అన్నాడు

"ఆ 'లా'ంటి చీరలేదా!" అన్నాడు సరోజ మొగుడుగారు

"లేవండి కాని లా సిన్మాలో లా సిన్మానటి మరింత మంచి చీరకట్టింది లా సిన్మా యింకా రిలీజ్ కాలేదు, మాకు మూడే చీరలు వచ్చాయి నిర్మాతగారు రెండు తీసుకుపోయారు, ఒకటి లా సిన్మానటికోసం, మరోటి ఆతని భార్యకోసం" అన్నాడు సేల్స్‌మన్ దుశ్శాసనుడు,

సరోజకు స్త్రీల్లాంటి జెలసీ వచ్చింది అచ్చు ఆడవాళ్ళకొచ్చే 'సుందుటోత్తనం' వచ్చింది దాంతో నిర్మాత పెళ్ళంమీద కోపమూ వచ్చింది

"మరో ఆ'లా'ంటి చీరవుందా!" అన్నది చిన్నది

"ఉందండి"—అని ఇస్త్రీచేసిన—అవధులమేరకు ఫర్వాలేదన్నట్టు, నటించి జీవించిన-చీరను ఆమెముందు పరిచాడు

చాలా బావుంది చీర

మంచి రేవలాన్‌సెంట్ వాసన గుప్‌మంటోంది దాంట్లోంచి

మాంచి జాస్మిన్ వాసన వస్తోంది

బడ్జెట్ చిత్ర నిర్మాతలాగా బడ్జెట్ సెంట్—చవకది—కూడా గుప్‌మంది చీర్లోంచి


రేవలాన్‌సెంటూ, జాస్మిన్‌సెంటూ, బడ్జెట్ నిర్మాతసెంటూ-మూడూ కలగా పులగమైపోయి టెక్నికలర్ చీరలోంచి, క్షణానికోరకంగా వాసనల్ని విదజల్లుతోంది క్షణానికి లక్షసార్లు సరోజ రియాక్టు అవుతోంది

"ఈ చీర్లోంచి ఎంత మంచిసువాసన వస్తోందీ, చూడండీ!" అని మొగుడి ముక్కులో పెట్టింది

మొగుడు ఘట్టిగా ఆఘ్రాణించాడు సువాసనకి ఏవో లోకాల్లో తేలిపోయాడు

"ఎంత ఖరీదండీ!" అన్నాడు

"రెండువేలు" అన్నాడు సెల్స్‌మన్ దుశ్శాసనుడు-బేరానికి మార్జిన్ ఐదొందలు వేసుకుంటూ




మొగుడుగారు మూర్ఛపోలేదు. కళ్ళూ, కాళ్ళూ, వొళ్ళూ తేలిపోయాయి.

అతనికి రెండేసివేలు 'తీసుకునే' ఎక్స్‌పీరియన్స్ వుంది.

కాని అతను బాధపడ్డాడు. లోలోపల ఏడ్చాడు. మొత్తుకున్నాడు.

అతనెప్పుడూ ఒకేసారి రెండువేలు ఎవరికీ యివ్వలేదు గనక.

మొగుడుగారు బేరానికి దిగాడు. (ఆఫీసులో అతనికి లంచాల బేరంలో కూడా చాలా ఎక్స్‌పీరియన్స్ వుంది.)

"వెయ్యి కివ్వరా?" అన్నాడు పెదవుల్ని చీల్చుకొంటూ బయటకొచ్చిన తడారిపోయిన నాలికతో.

"మాకు రావడమే పంధొమ్మిదివందల డబ్భైఎనిమిదికి వచ్చిందిసార్" అన్నాడు సేల్స్‌మన్ దుశ్శాసనుడు.

"అంతపెద్ద తారకి నచ్చిన చీరమీద బేరమాడతారేవిటండీ?" అని గొణిగింది అతని భార్యగారు మెల్లగా.

"నేను సిన్మాలు చూడనని నీకు తెలుసుగా?" అని పళ్ళు బిగించాడు మొగుడుగారు.

"సిన్మా పత్రికలు చదువుతారుగా రాత్రుళ్ళు" అని పళ్ళు విప్పి అరిచింది భార్యగారు.

"ఊసుపోక" అని కోపాన్ని కరక్కాయలా మింగుకున్నాడు మొగుడుగారు

"అయితే ఊసుపోకకే కొనండి" అంది భార్యగారు ఊసుపోని ఊర్మిళాదేవి. నిద్రపోయి లేచినట్టు ఇదేం పట్టించుకోని దుశ్శాసన సేల్స్‌మన్ "పద్దెనిమిది వందల ఏభై ఏడు యిస్తారా?" అన్నాడు

పద్దెనిమిది వందలయాభై ఏళ్ళో సిపాయిల తిరుగుబాటు జరిగినట్టు రోజారావుకి గుర్తు అప్పుడే మహిళామణి ఝాన్సీ లక్ష్మీబాయి కత్తిపట్టింది ఇప్పుడు సరోజాదేవి చీరను పట్టింది

"పదకొండు" అన్నాడు మొగుడు గారు.

"పదహారువందల యిరవై రెండు" అన్నాడు శాసనుడు

అప్పుడు ఇండియన్ హిస్టరీలో ఏం సంఘటన జరిగిందబ్బా! అనుకుంటు న్నాడు మొగుడుగారు

"అబ్బ అదేవిటండీ ఆడాళ్ళల్లా బేరా లాడతారు?" అంది ఆడావిడైన పెళ్ళాం గారు "ఇంతపెద్ద షాపులో ఇవేం పీసు బేరాలు? సేల్స్‌మాన్ (దుశ్శాసనుడుగారు) ఏవనుకుంటాడు? ట్యూబ్‌లైట్లు ఏవను కుంటాయి? ఏర్‌కండిషన్ ఏవను కుంటుంది? తళతళ్ళాడే బీర్వా లేవను కుంటాయి? కింద మొజాయిక్ గచ్చు ఏవనుకుంటుంది?" అనుకుంది సరోజా దేవిగారు మనసులో

ఆమ్ముఖం చూసేసరికి, కోపం వచ్చినా, కొద్దిగా సిగ్గుపడ్డాడు, రోజారావు గారు తర్వాత తలతిప్పి సేల్స్‌మాన్ వేపు చూశాడు

"ఒరే వెధవ దుశ్శాసనా!" అని సంబోధించకుండా "చూడండి సార్" అన్నాడు సేల్స్‌మాన్ చూస్తూనేవుండగా చూడండి అంటాడేవిటి? అనుకోలేదు భార్యాలలామగారు. ఆమె చీరనే చూస్తోంది గాబట్టి! ఆ చీర కట్టుకున్న అభిమాన నటిని వూహించుకుంటోంది

ఈ వూహలో వుండగా సేల్స్‌మన్ దుశ్శాసనుడికీ, కస్టమర్ భీముడైన రోజా రావుకీ బేరాల వాగ్యుద్ధం జరిగిపోయింది.

"లాస్ట్‌టైమ్ మరో యాభై వేసు కోండి."

"సార్ చివరిబేరం మరోవంద తగ్గించుకోండి"

"వీల్లేదు మేం పోతున్నాం"

రోజారావు వెనక్కి తిరిగిపోయాడు దుశ్శాసనుడు అతని కాళ్ళవేపు చూశాడు ఇది కనిపెట్టాడు మొగుడుగారు అత నిప్పుడు సరోజాదేవికే కాకుండా సేల్స్ మన్‌కి కూడా మొగుళ్ళానే వున్నాడు తన కాళ్ళమీద సేల్స్‌మాన్ పడిపోతాడని గ్రహించేసాడు

"రా సరోజా" అని భార్యాలలామ రెక్కపుచ్చుకుని లాగాడు

"నేన్రాను మీరెళ్తే వెళ్ళండి" అంది తన అభిమాన తారలా సినిమాలో అన్నట్టు

'అయితే పోతున్నా' అని పోబోయాడు రోజారావు

హోమ్ మినిష్టర్ ఈవిడగారే అయినా ఫైనాన్స్ మినిష్టర్ మగాడని దుశ్శాసనుడికి తెల్సు అందువల్ల అతని కాళ్ళమీద పడ కండా, అతనడిగి నంతకి వొప్పేసు కున్నాడు


సరోజ ఎగిరి గంతెయ్యబోయింది పైన సీలింగ్ చూసింది ఏర్ కండిషన్ వున్న ఫేన్ పళ్లెని మంగల్లా తిరుగు తోంది భయపడి భూమ్మీదే నిలబడి నవ్వేసుకుంది- సరోజ-మొగుడు తన అభి మాన నటికి నచ్చిన చీరనికొనేస్తున్నాడని!

దుశ్శాసనుడు చీరని పాక్‌చేస్తూ సొద మొదలెట్టాడు

'సినిమా స్టార్స్ అందరూ మా షాపు లోంచే చీరలు కొంటారండి.' అని కొనే నటీనటుల దండకం మొదలుపెట్టాడు

సరోజ తన అభిమాన నటిపేరు విని యింత లావైపోయింది

'ఆమె నెలకెన్ని చీరలు కొంటారండీ?'




అంది

'నెలకేవిఁటండీ? పూటకో చీర కొంటారు గంటకో చీర మారుస్తారు. నిమిషానికో చీర చూస్తారు'

'అబ్బా! ఈ చీర్లన్నీ దాచుకోడానికి ఎన్ని బీరువాలు కావాలో! ఆమె యిల్లు చాలా పెద్దబంగళా అయివుండాలి "

'కాదు! గోడౌన్' అన్నాడు మొగుడు గారు డబ్బు లెఖెడుతూ

'మీరుండండి ఇంకా ఎలాంటి చీరలు కొంటారండీ ఆమె? ఇన్ని చీరలు కొన డానికి ఆమెకు ఎంత డబ్బుండాలంటారు?'

'అమ్మో! చాలా డబ్బు వుంటుం దమ్మ! వందలూ వేలూ కాదు! లక్షలు! లక్షలరూపాయ లుంటాయి '

"అమ్మో!" అని గుడ్లు తేలేసింది సరోజాదేవిగారు.

'సర్లే ఆవిడకు లక్షలుంటే మనకేం? కోట్లుంటే మనకేం? నడు' అని విసు క్కున్నాడు భర్తగారు - ఇంకాస్సేపుంటే మరిన్ని చీరలు తీస్తుందేమోనని!

'ఏవిఁటి సార్! ఇందాకట్నుంచి వింటున్నాను ఆ స్టారంటే మీకు యిష్టం లేదా?' అన్నాడు దుశ్శాసనుడు

'ఏ స్టారన్నా యిష్టం లేదు నాకీ స్టార్సంటేనే అసహ్యం' అన్నాడు రోజా రావుగారు

'తమరు సిన్మాలు చూడరా?'

'చచ్చినా చూణ్ణు' అన్నాడు కోపంగా రోజారావుగారు

'ఎలా బతుకుతున్నారండి?' అని గుడ్లలో ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. గుడ్డల దుశ్శాసనుడు

'ఏం? స్టార్స్ని సినిమాల్లో చూడక పోతే బతకలేవా?' ఎదురుప్రశ్న వేశాడు రోజారావుగారు

'బ్రతకలేవంటే- బ్రతగ్గలవఁనుకోండి కాని ' అంటూ బుర్ర గోక్కోబోయి చీరని గోక్కున్నాడు సేల్స్మన్

'ఏమోనండి! నేనుమాత్రం సినిమాల్లేక పోతే క్షణం బ్రతకలేను రోజూ పిక్చర్లు పిచ్చిగా చూస్తాను అందులో నా అభి

మినీ కథ

# గుడ్ బై

ఎండ మండిపోతోంది

'ఎవరెస్టు డ్రింక్' షాపు దగ్గర సుగంధిపాలు తాగుతున్న సాట్ రాట్ ఖులాసా కబుర్లు చెప్పుకుంటున్నారు 'గోగో' గ్లాసులు ముఖాల్ని సగం మింగేశాయి 'లూజ్' లాగూలు గాలికి రెపరెపలాడుతున్నాయ్

వాళ్ళిద్దర్నీ చూసి తెలుగు కుర్రాళ్ళనుకున్నా, వాళ్ళ 'యాంకీ భాష వింటే అనుమానమొస్తుం దెవరికైనా! అలాంటి అనుమానంతోనే పాంథులు పక్కనుంచీ వెళ్తున్నారు వింతగా చూస్తున్నారుకానీ, వాళ్ళ కవేం పట్టలేదు

వాళ్ళిద్దరూ 'ఎంటర్ది డ్రాగన్'గురించి 'రన్నింగ్ కామెంటరీ'ఇచ్చుకుంటున్నారు ఉన్నట్లుండి వాళ్ళ దృష్టి నొక వ్యక్తి ఆకర్షించాడు

వీళ్లు చూస్తున్న వైపుకి అతను సైకిల్ క్యారియర్ మీద చిన్న బొగ్గుల మూట కష్టంమీద ఎక్కిస్తున్నాడు

మాన నటి ఊర్వశి నటించిన సినిమా అసలు వొదల్ను' అని పరవశత్వంతో చెప్పేసుకుంటోంది సరోజాదేవి!

'ఆ నటి సిన్మా చూసొచ్చాక, ఆవిడగారు కట్టుకున్న చీర కొనిపెట్టమని నా ప్రాణం కొరికేస్తుంది అందుకే నాప్రాణం సగంపోతోంది అందుకే యిలా వెదురు కర్రలా అయిపోయాను '

'చాల్లెండి మీరు మరీ చెప్తారు!' అని సిగ్గుపడిపోయింది-రాత్రికి చీరకట్టుకుని, అభినయించాల్సిన సిగ్గుని షాపులోనే రిహార్సిల్స్ చేస్తూ

సేల్స్మన్ చీరని పాక్ చేసి ఒకసారి విచారంగా చూసుకున్నాడు పాకెట్ వేపు

పది సిన్మాల్లో ఫర్వాలేదుగా అవధుల మేరకుగా, అద్భుతంగా ఇంకా ఇంకాగా, నటించి, జీవించేసిన చీర పాకెట్ లోపల్నుంచి దుశ్శాసనుడి వేపు క్రోధంగా చూసింది 'వెధవా! ఎంత మాటకారి, మోసకారివిరా' అన్నట్టు

'పాకెట్ యిలా యివ్వండి' అని సరోజాదేవిగారు దుశ్శాసనుడిమీద పడి లాక్కోబోయింది

'అమ్మా! ఈ చీర మహత్యం మీకింకా చాలా చెప్పకండా వొదిలేశాను' అన్నాడు దుశ్శాసనుడు, పాకెట్ వెనక్కు లాక్కుంటూ,

'ఏవిటి?'

'ఈ చీర ఫ్యాషన్గా కట్టుకోవాలి మంచి నగలు వేసుకోవాలి లిప్స్టిక్ రాసుకోవాలి, హెయిర్ స్టయిల్ బావుండాలి అడుక్కుతినాలి

'ఏవిటి?' అని అంది సరోజాదేవిగారు షాక్ తిన్నట్టు!

'అవునమ్మ' అనబోయి 'సారీ మేడమ్ ఈ చీర మీ అభిమాన నటి ఒక సినిమాలో కట్టుకుంది' పుసుక్కుమన్నాడు

'అంటే?'

'ఈ చీర కట్టుకునే ఆమెగారు ఒక పూట నటించారు'-చీరని నొక్కి పలు

హేండిల్'కి రెండు పెద్ద సంచులు వేలాడుతున్నాయి ఒక దాంట్లోంచి కుంచె చీపురు తొంగిచూస్తోంది ఎలాగైతేనేం—బొగ్గుల బస్తాని జాగ్రత్తగా బంధించి, ఒకమాటు రుమలుతో చమట అద్దుకున్నాడు సైకిల్ స్టాండ్ తీసి ముందడుగు వేయబోతుండగా సాట్, రాట్ అమాంతం అతన్ని చుట్టేసి "హల్లో పాడ్! వాట్సాల్ దిస్?" అన్నారు తెల్లబోతూ! వాళ్ళ చూపులు చీపురుమీద, బొగ్గులబస్తామీదా ఉన్నాయి

మొదట ఉలిక్కిపడినా అంతలోనే సర్దుకున్నాడతను

"అయామ్ నో మోర్ పాడ్! అయామ్ పద్మనాభరావ్, ఏ రెస్పాన్సిబుల్ హజ్బెండ్ గుడ్‌బై" సైకిలెక్కాడు

'సాట్' అనబడే సత్యనారాయణ, 'రాట్' అనబడే రత్నాకరరావ్ మాటలు మరచి తమ పాత నేస్తం 'పాడ్' అనబడిన పద్మనాభరావ్ సైకిల్ మీద వెళ్ళిపోతూ— జనప్రవాహంలో సంలీనం కావడాన్ని వింతగా చూస్తూండిపోయారు

—కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

కుతూ అన్నాడు దుశ్శాసనుడు

'అంటే ఇలాంటి చీర కట్టుకుంటుంటారా?'

'కాదమ్మా! ఇదేచీర కట్టుకుంది' అన్నాడు దుశ్శాసనుడు సంతోషంగా

'అంటే ఇదే చీర కట్టుకుంటే మీకెలా వచ్చింది తిరిగి?' అంది సరోజాదేవిగారు

'అసలు సంగతేమిటంటే, సినిమా షూటింగుకి చీర తీసుకెళ్తారు! ఆ షూటింగయిపోగానే మా చీరను మాకు రిటర్న్ చేసేస్తారు-మేం కొంత 'అద్దె' తీసుకుని, మిగతా డబ్బు నిర్మాతకిచ్చేస్తాం ఇలాంటి చీరల్ని-అంటే స్టార్స్ కట్టుకున్న చీర్ల గురించి ఆడాళ్లు, అభిమాన ప్రేక్షకస్త్రీలు పడి ఛస్తారంటే నమ్మండి! మీరు నిజంగా అదృష్టవంతులు, స్టార్‌గారు కట్టిన చీర గారిని కట్టుకోబోతున్నారు!' అని హసందంగా నవ్వాడు దుశ్శాసనుడు

సరోజ అతని చేతిలోంచి పేకట్‌ని తీసుకుంది ఓసారి పేకట్ లోపలవున్న చీరని వూహించుకుంది, సేల్స్‌మన్ దుశ్శాసనుడివేపు చూసింది

'నిజంగా మీరు అదృష్టవంతులండి' అంటూ నేవున్నాడు, సరోజాదేవి పేకట్‌ని దుశ్శాసనుడి ముఖాన్నేసి కొట్టింది

'ఇడియట్! ఒక ఆడది కట్టివిడిచిన చీరను నాకిస్తావట్రా?' అని కాళికాదేవిలా అరిచింది

'అదికాదమ్మా! ఆమె మీ అభిమాన నటి అని "

'నోర్ముయ్ దొంగ చచ్చినోడా!' అని బడబడ బడబాగ్నిలా నిప్పులు కక్కేస్తూ గబగబ బయటకెళ్ళిపోయింది సరోజ!

అంతా చిత్రంగా వింటున్న రోజారావు సేల్స్‌మన్ దగ్గరగా జరిగాడు ఈయన తంతాడేమో, లేకగుండెచీల్చిరక్తం తాగేస్తాడేమోఅనిభయపడిపోయాడుదుశ్శాసనుడు

'మీరు చెప్పింది నిజవేఁ?' అన్నాడు

'ని న్నిజవేఁనండి.'

'ఆ తారే కట్టివిడిచిందా?'

తలూపేడు దుశ్శాసనుడు,

రోజారావు గప్పున పాకెట్ లాక్కుని డబ్బు అతని చేతిలో పడేసి తన షర్ట్ పైకెత్తి బొడ్డులో దోపుకుని ఏం ఎరగనట్టు బయటకు తాపీగా వెళ్ళిపోయాడు □